వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, నవంబరు 19, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సీబీఐ కోర్టుకు హాజరుకానున్న జగన్



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం తర్వాత అక్రమాస్తుల కేసులో హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకానున్నారు. ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గత ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకాలేదని, ప్రస్తుతం ఈ కేసుల్లోని డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అని సీబీఐ వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, నవంబర్ 21లోగా విచారణకు హాజరుకావాలని జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, గడువుకు ఒకరోజు ముందే ఆయన కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

### మావోయిస్టు అగ్రనేత

# హిడ్మా ఎన్‌కౌంటర్

## ఆయన భార్య రాజే సహా ఆరుగురు మావోయిస్టులు మృతి

ఈ రోజు ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ. 6 కోట్ల రివార్డు

హిడ్మా మృతిని ధృవీకరించిన ఏపీ డీజీపీ

అమిత్ షా డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మాను ఎన్‌కౌంటర్ చేసిన భద్రతా బలగాలు

లొంగిపోవాలని చర్చలు జరిపిన 8 రోజులకే ఎన్‌కౌంటర్

చత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా దళాలు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో నక్సల దళానికి కీలకమైన అగ్రనేత మేడ్వి హిడ్మా ఎదురుకాల్పుల్లో మట్టుబడ్డాడు. అనేక రక్తపాతం ఘటనలకు నేతృత్వం వహించిన ఈ నక్సల కమాండర్ హత కావడంతో ఎర్రదళాలకు పెద్ద దెబ్బ తగిలినట్టైంది. ఉదయం గంటలపాటు సాగిన ఆపరేషన్‌లో హిడ్మాతో పాటు అతని సహచరులూ నిర్వీర్యమయ్యారని భద్రతా వర్గాలు తెలిపాయి. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం కాగా, అటవీ ప్రాంతంలో నక్సల దళం బలహీనపడినట్లు అధికారులు విశ్లేషిస్తున్నారు. హిడ్మా మరణంతో గత దశాబ్దంగా భద్రతా దళాలపై వరుస దాడులకు దారి తీసిన శక్తి వలయం కూలిపోయిందని భావిస్తున్నారు.





భద్రాద్రి కొత్తగూడెం: మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈరోజు ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురు కాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ఈరోజు ఉదయం కూంబింగ్ చేపట్టా యని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. చిన్న వయసులోనే మావో యిస్టు కేంద్ర కమిటీకి

(మిగతా 2వ పేజీలో)

## విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్

::: ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా



కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్టు సమాచారం

ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం

పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్



## అర్థం కానీ కవిత వ్యూహం

హైదరాబాద్, నవంబర్ 18, (వాయిస్‌టుడే )


అవే ప్రశ్నలు.. వేదిక మాత్రమే మారుతుంది.. కవిత సంధించే తీరు మాత్రం మారడం లేదు.. ప్రతి విషయంలో కూడా ఆమె గులాబీ పార్టీ తప్పులను వేలెత్తి చూపిస్తోంది.. ప్రాజెక్టుల నుంచి మొదలుపెడితే రోడ్ల వరకు ప్రతి విషయంలోనూ ఆమె స్పష్టంగా మాట్లాడగలుగుతుంది. జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత కవిత మరింత ఘాటుగా స్పందిస్తోంది. గులాబీ పార్టీ మీద విమర్శలు చేస్తోంది. వాస్తవానికి ఈ విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థితి నుంచి గులాబీ పార్టీ నేతలు కవితను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు.. ఓ గులాబీ పార్టీ నాయకుడు అయితే ఏకంగా కవితను రాక్షసి అని సంబోధించాడు.. వాస్తవానికి కేసీఆర్ బతికి ఉండగానే కెసిఆర్ కుమార్తెను సొంత పార్టీ వాళ్లు తిడుతుండడం.. ఇంతకంటే దారుణం మరొక నాయకుడికి ఉండదు.కవిత పదేపదే హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తోంది.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోవడం కంటే పెద్ద అభిమానం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఉండదని కవిత ఆరోపించింది.. హరీష్ రావును మోసగాడు అని చెబుతున్న కవిత.. అతడు రేవంత్ రెడ్డికి టచ్ లో ఉన్నాడని ఆరోపిస్తోంది.. పార్టీలో ఉంటూ పార్టీని నిండా ముంచేస్తున్నాడని విమర్శిస్తోంది.. అంతేకాదు కేటీఆర్, హరీష్ రావు తమ భుజాల మీద గులాబీ పార్టీని మోస్తున్నట్టు.. కెసిఆర్ ను కాపాడుకుంటున్నట్టు బిల్డప్ ఇస్తున్నారని.. కానీ కెసిఆర్ ముందు తూగలేరనే విషయాన్ని వారిద్దరు మర్చిపోతున్నారని కవిత ఆరోపించారు.. కృష్ణార్జునల మని ఇద్దరు చెప్పుకుంటున్నారు.. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదని.. ఒకరి మీద మరొకరు బాణాలు వేసుకుంటున్నారని.. ఫలితంగా క్యాడర్ మొత్తాన్ని నాశనం చేస్తున్నారని కవిత ఆరోపిస్తున్నారుగులాబీ పార్టీ బలం మొత్తం సోషల్ మీడియాలో ద

(మిగతా 2వ పేజీలో)

## నెల తర్వాతే తెలంగాణ స్థానిక ఎన్నికలు!




హైదరాబాద్ : జూబ్లిహిల్స్ ఎన్నికల విజయంతో వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారని అనుకున్నా. తెలంగాణ ప్రభుత్వం మరో నెల సమయం తీసుకోవాలని నిర్ణయించింది. దానికి కారణం తమ ప్రభుత్వం ఏర్పడినందుకు నిర్వహిస్తున్న సంబరాలే. ప్రజాపాలన సంబరాలను డిసెంబర్ ఒకటి నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సంబరాలు ముగిసిన తర్వాత లోకల్ పోల్స్ కు వెళ్లాలని నిర్ణయించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల పదవీ కాలం ముగిసి చాలా కాలం అయింది. కానీ బీసీ రిజర్వేషన్ల వివాదం కారణంగా అడుగు ముందుకు పడటం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని కాంగ్రెస్ జీవోలు, ఆర్డినెన్స్ లు జారీ చేసింది.కానీ అవి ఎక్కడా వర్కవుట్ కాలేదు. అయినా జీవో ఇచ్చింది. ఆ జీవోపై స్టే వచ్చింది. 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని.. హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా చెప్పాయి. అంటే ఇక బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టమయింది. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించడమే రేవంత్ రెడ్డి ముందున్న మార్గం. ఇంకా ఎంతో కాలం ఎన్నికలను ఆపలేరు. ఇప్పటికే లోకల్ పోల్స్ జరగకపోవడం వల్ల గ్రామస్థాయి క్యాడర్ కు పదవులు లభించక అసంతృప్తితో ఉన్నారు. ప్రజాపాలన వారోత్సవాల్లోగా.. మరిన్ని పథకాలు అమలు చేసి..గ్రామీణ ప్రాంత ప్రజలకు మేలు చేసిన తర్వాత ఎన్నికలు పెట్టే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.



## తెలంగాణ అంతా చలి పంజా

### కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, నవంబర్ 18 తెలంగాణ రాష్ట్రంపై చలిపులి పంజా విసురుతోంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు చలికి గజగజ వణికిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి.ఆదివారం రాత్రి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో అత్యల్పంగా

(మిగతా 2వ పేజీలో)

## బీసీలను ఎన్నాళ్లు... చట్టబద్ధత సాధ్యమేనా




హైదరాబాద్, నవంబర్ 18, (వాయిస్ టుడే)

బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామని గతంలో చాలెంజ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అవి సాధ్యం కాకపోవడంతో ఎలా ముందుకెళ్లాలా అన్నదానిపై కిందా మీదా పడుతోంది. సాధ్యం కావడం లేదు అని ప్రజలు చెప్పడానికి మొహమాట పడుతోంది. అలాగే మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్లకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన కాంగ్రెస్ హామీ, ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీని “కామారెడ్డి డిక్లరేషన్”గా ప్రకటించి, BCల ఓటు బ్యాంకును సృష్టించుకుంది. కానీ, తాజా హైకోర్టు స్టే, సుప్రీంకోర్టు తిరస్కారాలు, ఆర్థిక–చట్టపరమైన

(మిగతా 2వ పేజీలో)

# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం భిక్షం మాకొద్దు

## సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

### బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, నవంబర్ 18 ( వాయిస్ టూ డే): కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించబోదని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. హైదరాబాద్ కాచిగూడ లో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశం లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి పో%శీ%గులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడకపోతే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తామని అన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రి బిజెపి నేత కిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన మూడు గంటల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడం బట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లను ఆటకెక్కించి బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై అడ్డుకుంటున్నారని అర్థమవుతోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాల్సిన బాధ్యత నుండి తప్పించుకోవడానికి ఒక పథకం ప్రకారం కేంద్ర మంత్రి క్రిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అయితే, రెండవ ముద్దాయి బిజెపి పార్టీని ఈ రెండు పార్టీలను బీసీలు బీసీ ద్రోహులుగా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 3000 కోట్ల రూపాయల నిధులు కోసం సర్పంచ్ ఎన్నికలకు వెళ్దాం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల నలభై వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో 3000 కోట్లు ఒక్క శాతం కూడా కాదని, మెగా కృష్ణారెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్ట్ కంపెనీలకు ఇచ్చిన దాంట్లో 3000 కోట్లు ఆవగింజ కూడా కాదని ఆయన తెలిపారు. 3000 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల మంది బీసీల నోట్లో మట్టి కొట్టిందని, రాహుల్ గాంధీ జపం చేస్తూ 42 శాతం ఇస్తామని జబ్బలు సరుచుకుంటూ తీరా బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని బీసీలను దగా చేసిందని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ గుర్తులు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలలో 42% పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, పార్టీ పరంగా ఒకవేళ ఇవ్వాలనుకుంటే తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా 60 శాతం అయినా ఇస్తామని ప్రకటించాలి కదా అని ఆయన ప్రశ్నించారు. 42 శాతం బీసీలకు ప్రకటించి సగం మంది అగ్రకులాలను ఇండిపెండెంట్ లుగా పోటీ చేయించి అంతిమంగా బీసీలను రాజకీయంగా ఓడించి తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి దాకా రెడ్ల రాజ్యం తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి పెంచాలని ఇండియా కూటమి ఎంపీల ద్వారా డిసెంబర్ మొదటివారం నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదించుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వం పైన బీసీల పోరాటం ఉద్ధృతంగా నిర్వహిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, బీసీ నేతలు నందగోపాల్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరసింహ నాయక్, గొడుగు మల్లికార్జున్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, ఉదయనేత, మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, లచ్చ గౌడ్, కవుల జగన్నాథం, కవిత, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ లక్కీడ్రా లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ విజయపురి కాలనీలో లావణ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అలాగే లక్కీ డ్రా లో విజేతలు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇందులో ముఖ్యమైనవి, ఉచిత బస్సు ప్రయాణం ,మహాలక్ష్మి పథకం కింద 500 రూపాలు కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం, మరియు చిన్న వ్యాపారాలు చేసే మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందించే ఉద్యోగిని పథకం వంటివి. అలాగే, మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోంది.మహిళలు అన్ని రంగాలో రానివాళ్లని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య, ఉప్పల్ ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, టీచర్స్ వాణి, మాధురి, సంధ్య విజయపురి కాలనీ అధ్యక్షుడు లింగారెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, రాములు,బొడిగె మల్లేష్, అన్వర్ భాష, ఇతరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 30వేల ఆసరా

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, నవంబర్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని దీన్ బంద్ కాలనీ, ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాలానగర్ డివిజన్ కు చెందిన ప్రజా తీర్పు నాగమణి మామయ్య కు డి. రాధాకృష్ణ తండ్రి రామచంద్రయ్యకు రూ.30 వేల చెక్కును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగా రూ. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.30 లు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా మంగళవారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, తోటరాజు, ప్రకాష్ ముదిరాజ్, గోపాల్ చౌదరి, శివ చౌదరి, రవినాయక్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బసవ తారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

### మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో ఉచిత వ్యాధిగ్రస్తులకు నిర్ధారణ



కూకట్‌పల్లి, నవంబర్ 18(వాయిస్ టుడే): బసవ తారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం కెపిహెచ్బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా చౌదరి కార్యక్రమంలో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో 17,18, తారీకులలో సుమారు 250 మందికి వైద్య నిపుణులు క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. సుమారుగా పది మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని, ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి తెలియజేశారు. గత నెలలో 17వ తారీఖున జరిగిన క్యాంపులో 300 మంది సుమారుగా టెస్ట్ చేయించుకుంటే దానిలో పదిమందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు నిర్ధారించారు. అందువల్ల సాయిబాబా చౌదరి మనం వినే తిండి వల్ల పీల్చే గాలి వల్ల క్యాన్సర్ వచ్చిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ డా. ప్రవళిక,డా. జ్యోతి, డా. మన్విత, డా. అరవింద్, లక్ష్మణ్,లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు, త్రినాధ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు,

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కంటోన్మెంట్, నవంబర్ 18: (వాయిస్ టుడే ప్రతినిధి): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో 56 కుటుంబాలకు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదలందరూ వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా పేదలు లబ్ధి పొందుతున్నారని, పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ, బాలరాజు, సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలను నేటి నుండి రద్దు

### టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, నవంబర్ 18(వాయిస్ టుడే) : త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్టంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ, గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ ల సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ మేరకు ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు జరగక పోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (టీఎఫ్ఐ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారంతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.



## ఫలక్ నుమా కాళీ ఆలయంలో బజరంగ్ సేన ప్రత్యేక పూజలు

హైదరాబాద్, నవంబర్ 18: కార్తీకమాసం సందర్భంగా బజరంగ్ సేన ఆధ్వర్యంలో మంగళవారం ఫలక్ నుమా కాళీ మందిర్ లో బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, సేన ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని కాళీమాతను పూజించినట్లు ఆయన తెలిపారు. పవిత్ర కార్తీకమాసంలో రాష్ట్రం మరింత పురోభివృద్ధిని సాధించాలని, కులాలు, మతాల మధ్య ఐక్యత పెరగాలని, భక్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో కిరణ్ రావు, నీలేష్, దీక్షిత, పాల్గొన్నారు.

## అనిశ్చితిలో పీజీ విద్యార్థుల భవిష్యత్తు

### వెంటనే రిజల్ట్స్ విడుదల చేయాలి

### ఎబివిపి ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి శివశంకర్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):పీజీ విద్యార్థుల పరిస్థితి అఘోరంగా మారుతోంది. దాదాపు ఐదు సంవత్సరాలుగా అకాడమిక్ ఇయర్ నిరంతరం జాప్యం అవుతూ వస్తోంది. అధికారులు ప్రతి సంవత్సరం మేము అకడమిక్ ఇయర్ నీ సర్దుబాటుకు ప్రయత్నిస్తున్నాం అని చెబుతున్నప్పటికీ, ఫలితంగా ప్రతి సంవత్సరం మరింత జాప్యం చేసి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు . అకడమిక్ ఇయర్ సర్దుబాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు ఉద్యోగ అవకాశాల్లో ,ఉన్నత చదువులకు ఇతర యూనివర్సిటీలకు, ఇతర రాష్ట్రాలకు, లేదా విదేశాలకు వెళ్లి చదవాలన్నా, అక్కడి అడ్మిషన్ సమయానికి మన యూనివర్సిటీలో ఎగ్జామ్స్ పూర్తికాకపోవడం, రికార్డులు రెడీ కాకపోవడం వల్ల విద్యార్థులు అవకాశం కోల్పోతున్నారు. ఇంకా ఆలోచించవలసిన విషయం ఏమనగా పరీక్షలు పూర్తి అయ్యి ం 45 రోజుల్లో రావాల్సిన సెమిస్టర్ ఫలితాలు ఎగ్జామ్స్ పూర్తయ్యి మూడు నెలలు కావొచ్చినా ఇప్పటికీ విడుదల కాలేదు. ఇది అత్యంత బాధాకరం .దీని వలన విద్యార్థులకు వచ్చిన ఉద్యోగ అవకాశాలకు వెళ్లలేకపోవడం, రిజల్ట్స్ తెలియక కొత్త నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకోలేకపోవడం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. సమయానికి ఫలితాలు రాకపోవడం వలన వారి భవిష్యత్తు అంధకారం అవుతోంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు మనస్థాపానికి గురైతున్నారు. సరైన సమయానికి పరీక్షలు, ఫలితాలు ఇవ్వకపోవడం ప్రతి విద్యార్థినీ ఇబ్బందుల్లోకి నెడుతోంది.కాబట్టి, ఇప్పటికైనా శ్రద్ధ చూపించి, వెంటనే పెండింగ్‌లో ఉన్న రిజల్ట్స్ విడుదల చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాం.

## రాష్టంలోనీ పలు ఇంజనీరింగ్ కాలేజీలు అక్రమంగా వసూలు చేస్తున్న డొనేషన్లు

### ఫీజులపై AICTE చైర్మన్ గారికి ఫిర్యాదు.

### తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ వలిగొండ నరసింహ



హైద్రాబాద్ (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్రంలోనీ పలు ఇంజినీరింగ్ కళాశాలలు ఏఐసిటిఈ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా డొనేషన్లు /ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అరోరా, VNR,CVR, గీతాంజలి, గోకరాజు రంగరాజు, KMIT, నారాయణమ్మ , వర్ధమాన్ వంటి పలు ఇంజినీరింగ్ కళాశాల మీద నిబంధనల అనుసారం చర్యలు తీసుకోవాలని ఏఐసిటిఈ చైర్మన్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. పైన పేర్కొన్న కళాశాలలో విద్యను వ్యాపారంగా చేసి నిరుపేద ఓసి , బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకి చెందిన విద్యార్థులను ఇంజనీరింగ్ విద్యకు దూరం చేస్తున్నారని తన పిర్యాదు లో పేర్కొన ఓయూ విద్యార్థి నాయకులు వలిగొండ నరసింహ తక్షణమే విచారణ చేసి ఆయా కాలేజీలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ఉప్పల్ వెలుగుగుట్టలో గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ లోని శ్రీ వెలుగుట్ట మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో (హబ్సిగూడ) కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్, ఫన్నీ శర్మ,బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, గణేష్ నాయక్, ఆకారపు అరుణ్ పటేల్,కంది శ్రావణ్ రెడ్డి, విజయ్ కుమార్,పైట మురళి, రాజన్న, కరిపే అనిల్, భక్తులు పాల్గొన్నారు.



## గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో జన సైనికులు, వీర మహిళలు వివిధ ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషి

### రాష్ట్ర జనసేన ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ అధ్యక్షుడు రాదారం రాజలింగం

కూకట్ పల్లి, నవంబర్ 18(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో రానున్న గ్రేటర్ ఎన్నికల్లో నియోజకవర్గం లోని ప్రతి డివిజన్‌లో పార్టీని విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసైనికులకు, వీర మహిళలలకు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సూచించారు. గ్రేటర్ పరిధిలోని కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాదారం రాజలింగం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి డివిజన్‌లో పార్టీ బలోపేతం మరియు స్థానిక సమస్యలలో వున పరిస్థితులను విశ్లేషించాలని, తద్వారా ఇంటింటికి ప్రచారాన్ని పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి చేరవేయాలని సూచించారు. యువత మరియు వీర మహిళలు, కాలనీవాసులందరికీ చేరువయ్యేలా సమాజ సేవా కార్యక్రమాలపై, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సూచనల మేరకు, రానున్న రోజుల్లో ప్రత్యేకమైన శిక్షణ తరగతులు, కోర్ కమిటీ సమావేశాలు, బూత్ స్థాయి సమీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మరియు పార్టీ కార్యకలాపాల ను మరింత వేగవంతం చేసి, గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వీర మహిళ ఛైర్మన్ కావ్య, జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి, కుకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , మరియు గ్రేటర్ హైదరాబాద్ లోని వివిధ నియోజకవర్గ డివిజన్ కోఆర్డినేటర్లు , ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 18 : (వాయిస్ టుడే ప్రతినిధి) న్యూ బోయిన్ పల్లి పట్టణ ఆరోగ్య సంరక్షణ కేంద్రం ఆధ్వర్యములో చిన్నతోకట్టలోని ఆంధ్రాబ్యాంక్ సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... పట్టణ ఆరోగ్య సంరక్షణ కేంద్రం ఆధ్వరంలో కంటోన్మెంట్ లో పేదల బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, పేదల ఆరోగ్య సంరక్షణకు కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వైద్య శిబిరంలో బిపి, షుగర్, జ్వరం, సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి జంపన ప్రతాప్ మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, సిబ్బంది విక్టోరియా, సుమిత్ర, ప్రియాంక, షబానా, భాగ్యలక్ష్మి, అనురాధ, జయమ్మ, నీలమ్మ, లక్ష్మి, బస్తి ప్రజలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు108 రోజులు అన్నప్రసాదాలు ఏర్పాటు

### బోయిన్ పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్

కంటోన్మెంట్, నవంబర్ 18: (వాయిస్ టుడే ప్రతినిధి): అయ్యప్ప స్వామిని నిష్ట నియమాలతో కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని, అందుకు తనే నిదర్శనమని, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, గురుస్వామి ఆనంద్ బాబు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ వెస్ట్ సైడ్ భవనంలో అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి ఆనంద్ బాబు గౌడ్ మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల నుండి, 108 రోజుల వరకు అయ్యప్ప స్వాములకు ( బిక్ష ) అన్నప్రసాదాలను నిర్వహిస్తున్నామని, మరి అదే విధంగా జనవరి 20వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కడ ఏర్పాటు చేయనటువంటి విధంగా, ఇక్కడ 108 రోజులు అన్న ప్రసాదం చేయడం, ఎంతమంది స్వాములు వచ్చినా అందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేయడం మా ప్రత్యేకత అని అన్నారు. తమ మిత్ర బృందం అందరం కలిసి అయ్యప్ప స్వామి మాల ధరించి, అయ్యప్ప స్వామికి సేవ చేస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందని, అయ్యప్ప స్వామికి ఇంకా మరెంతో సేవ చేసుకుంటామని పేర్కొన్నారు. వచ్చే నెల 18వ తేదీన ఇరుముడి ఉంటుందని అయ్యప్ప స్వాములం అందరం కలిసి శబరిమల వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ నారాయణ గుప్తా, ముచ్చర్ల కృష్ణ, అద్దాల శ్రీను, వినయ్ మనసాని, అప్పల కృష్ణ, అభినవ్, వరుణ్ రెడ్డి, మహేష్, గణేష్, ఊట్ల మహేష్ కుమార్, రాము, ప్రసాద్, నవీన్, మరియు అయ్యప్ప స్వాములు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న స్క్రీన్ – పెద్ద మానసిక ప్రభావం

### యువతులపై సోషల్ మీడియా నీడ

### ప్రముఖ సైకాలజీ కౌన్సిలర్ – రాధిక సోమ



మేడిపల్లి, నవంబర్ 17 (వాయిస్ టుడే న్యూస్) : నేటి డిజిటల్ ప్రపంచంలో మొబైల్ ఫోన్ మన దైనందిన జీవితంలో భాగమైపోయింది.మొబైల్ ఫోన్ అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనమే కాదు, ఒక అలవాటుగా మారింది.కానీ ఆ అలవాటు అనేకమంది యువతులను, ముఖ్యంగా హాస్టల్ విద్యార్థినులను మానసికంగా మరియు శారీరకంగా కృంగదీస్తోంది.

**డిజిటల్ వ్యసనం– మానసిక బాధ:**

సైకాలజీ ప్రకారం డిజిటల్ డిపెండెన్సీ సింద్రోమ్ అనే స్థితి ఏర్పడుతుంది. అంటే వ్యక్తి మొబైల్ లేకపోతే జీవించలేనట్లుగా భావించడం. రోజుకు గంటలకొద్దీ సోషల్ మీడియాలో గడపడం వల్ల డోపమైన్ హార్మోన్ అధికంగా విడుదలై, ఆ మానసిక సంతృప్తిని తిరిగి పొందడానికి మరలా మరలా ఫోన్ చెక్ చేసే అలవాటు ఏర్పడుతుంది .ఇది వ్యసన ప్రవర్తన లక్షణం.

**ఆందోళన, నిద్రాభంగం మరియు ఆత్మవిశ్వాసం కోల్పోవడం:**

రాత్రి ఎక్కువసేపు మొబైల్ ఉపయోగించడం వల్ల నిద్రలేమి మరియు ఆందోళన పెరుగుతున్నాయి. ప్రతిరోజు సోషల్ మీడియాలో ఇతరుల జీవితాలను చూసి తమతో పోల్చుకోవడం వల్ల సోషల్ కంపారిజన్ సెండ్ రూమ్ ఏర్పడుతోంది. ఫలితంగా స్వీయ గౌరవం తగ్గి, (లో సెల్ఫ్ ఎస్టీమ్) తమ మీద తమకు నమ్మకం తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.



రాధిక సోమ
- ప్రముఖ
సైకాలజీ కౌన్సిలర్

**సోషల్ మీడియా వలలో చిక్కుకుంటున్న విద్యార్థినిలు:**

ముఖ్యంగా హాస్టల్లో నివసించే విద్యార్థినిలు ఇతర విద్యార్థినుల కన్నా ఎక్కువ సమయం మొబైల్ ద్వారా బయటి ప్రపంచం తో కాంటాక్ట్ లో ఉంటారు. కొందరు తెలియని వ్యక్తులతో ఆన్లైన్ ఫ్రెండ్షిప్ చేస్తూ మోసపోతున్నారు .తెలియని వ్యక్తుల ప్రభావంతో సాంకేతిక హస్తలాఘవం (సైబర్ మానిపులేషన్), భావోద్వేగ దోపిడీ వంటి ఘటనలు పెరుగుతున్నాయి. ఇవి విద్యార్థినుల్లో భయాన్ని, మానసిక ఒత్తిడిని పెంచుతూ నమ్మకం కోల్పోయేలా(ట్రస్ట్ డెఫిసిట్) చేస్తున్నాయి.

**విద్యా ప్రగతిపై ప్రభావం:**

మొబైల్ వ్యసనం కారణంగా ఏకాగ్రత సమయము తగ్గిపోవడం, జరుగుతుంది. నిరంతర నోటిఫికేషన్లు, మెసేజ్లు విద్యార్థినులను అభిజ్ఞా పర ధ్యానమునకు గురి చేస్తున్నాయి.

**శారీరక ప్రభావాలు:**

కళ్ళు ఒత్తిడికి గురి కావడం, పొడిబారడం
మెడ నొప్పి (టెక్స్ట్ నెక్ సింద్రోమ్)
హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలు తరచుగా కనిపిస్తున్నాయి.

**పరిష్కారం– అవగాహన మరియు కౌన్సిలింగ్ ప్రాముఖ్యత:**

యువతులలో డిజిటల్ అవగాహన పెంచడం అత్యవసరం. పాఠశాలల్లో కళాశాలలు ,వసతి గృహాల్లో డిజిటల్ డిటాక్స్ కార్యక్రమాలు ,మానసిక సలహాలు ,భావోద్వేగ మేధో శిక్షణ వంటి చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలతో సంభాషణ పెంచి ప్రేమతో మార్గదర్శనం చేయాలి.

**ముగింపు:** మొబైల్ సౌలభ్యం కోసం వాడుకోవాలి అంతేకానీ దాని కోసం మనల్ని మనం కోల్పోవద్దు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన మాట–టెక్నాలజీని మనం నియంత్రించాలి కానీ అది మనల్ని నియంత్రించకూడదు.




## బోడుప్పల్‌లో మాదకద్రవ్య రహిత కార్యక్రమం

బోడుప్పల్ (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 18 :నిషా ముఖ్త్ భారత్ అభియాన్"అనే కార్యక్రమం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం, మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం, పునరావాస సేవలను అందించడం మరియు మాదకద్రవ్య వ్యసన నివారణ గురించి సమాజాలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం.అదే విధముగా మద్యం, పొగాకు మరియు చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాల వంటి హానికరమైన పదార్థాల వాడకాన్ని తగ్గించడం మరియు వ్యసనంతో పోరాడుతున్న వారికి మద్దతు అందించడం దీని లక్ష్యం,మాదకద్రవ్య వ్యసనాన్ని ఎదుర్కోవడానికి సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన చొరవలో టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 14446 ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఇట్టి టోల్ ఫ్రీ నంబర్ వ్యక్తులను మాదకద్రవ్య వ్యసన సమస్యలకు వనరులు, మార్గదర్శకత్వం మరియు మద్దతుతో అనుసంధానిస్తుంది.ఎవరైనా తమ కోసం లేదా మరొకరికి సహాయం కోరుతున్నా, హెల్ప్‌లైన్ గోప్యమైన కౌన్సెలింగ్, పునరావాస కేంద్రాలపై మార్గదర్శకత్వం మరియు మరిన్నింటిని అందిస్తుంది.ఈ కార్యక్రమం యొక్క అవగాహన నిమిత్తం నేడు బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు రాజీవ్ నగర్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నాషా ముక్త్ భారత్ ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ ఈ. శ్యామసుందర్ రావు, మేనేజర్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, సంగీత, వార్డ్ ఆఫీసర్స్, జవాన్ లు, రాజీవ్ నగర్ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 21 లక్షలతో యుజిడి పనులకు శ్రీకారం



కంటోన్మెంట్: నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ ధ్యేయం అని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ లోని పి.వీ ఎంక్లేవ్ రోడ్ నెంబర్ 6 లో 21 లక్షల రూపాయలతో నూతన యుజిడి పైప్ లైన్ పనులకు, అధికారులతో కలిసి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, కాలనీ వాసులు జె.ఎస్వి. ప్రసాద్, జగదీష్, కృష్ణ, నిగేల్ రాజు, మల్లేష్ యాదవ్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు కార్మికులను నిందించడం అన్యాయం: ఎంపిపి అనగాని రవి



కృష్ణా జిల్లా-గన్నవరం: ప్రైవేటీకరణపై అమితమైన మోజు ఉన్న చంద్రబాబు దానికోసం నవరత్న కంపెనీల స్థాయి ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వృద్ధిలోకి తెచ్చిన కార్మికులపై నెపం వేయడం అన్యాయమని గన్నవరం ఎంపీపీ అనగాని రవి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాలకు కారణం కార్మికులేనన్న చంద్రబాబు వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యమైనవి కావని వాటిని వెంటనే ఆయన ఉపసంహరించుకుని కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి కార్మికుల వల్ల నష్టాలు రాలేదని.. సెంట్రల్ గవర్నమెంట్ ప్రైవేటీకరణ అజెండా, దాన్ని నిలువరించలేని కూటమి ప్రభుత్వం చేతగానితనం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పండిపడ్డారు. ఇది రికార్డుల్లో ఉన్న నిజమని, అయినా కూడా కార్మికులే పని చేయలేదని చెప్పడం చంద్రబాబు బాధ్యత రాహిత్యమేనన్నారు. గత కొన్నేళ్లుగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొన్న సమస్యలు అనేవి కార్మికుల శ్రమతో సంబంధం లేనివేనని తెలిపారు. ఐరన్ ఓర్ సరఫరాలో తీవ్ర లోపాలు, దేశంలో బొగ్గు ధరలు పెరగడం, మార్కెట్ పరిస్థితులు కఠినమవడం, బ్యాంకులు క్యాష్ క్రెడిట్‌పై పెట్టిన నియంత్రణలు, సెంట్రల్ గవర్నమెంట్ ప్రైవేటీకరణ ఒత్తిడి అసలు నష్టాలికి ప్రధాన కారణాలని అనగాని రవి స్పష్టం చేశారు. ఇన్ని సమస్యలు, కష్టాలు ఉన్నా కార్మికులు షిఫ్ట్‌లకంటే ఎక్కువ సమయం పనిచేసి ప్లాంట్‌ను బ్రతికించారని తెలిపారు. కార్మికులు పని చేయకపోతే చంద్రబాబు, మోడీ ప్రభుత్వం కలిసి ఎప్పుడో స్టీల్ ప్లాంట్ గొంతును కత్తిరించేసేవారని అన్నారు. కార్మికుల శ్రమ, పట్టుదల, త్యాగాల వల్లే స్టీల్ ప్లాంట్ నిలబడి ఉందని అన్నారు. కార్మికులు రక్తం చిందించి, చెమట ధారపోసి నిలబెట్టిన బంగారం లాంటి ప్లాంట్ కు వారి వల్లే నష్టాలు వచ్చాయని చెప్పడం దారుణం, అన్యాయం, అవమానం తప్ప మరేమీ కాదని ఆయన చురకలేశారు.

ప్రైవేటీకరణపై చంద్రబాబుకు అంత మోజు ఉంటే ఆయనే ప్రైవేట్ రంగంలో కంపెనీలు పెట్టి వాటిని వృద్ధిలోకి తీసుకురావాలని, కానీ ప్రభుత్వానికి చెందిన నవరత్నాల సంస్థల్ని తన ప్రైవేటు ఆశల కోసం బలిగా పెట్టకూడదని స్పష్టం చేశారు. కార్పొరేట్ కంపెనీల కోసం కష్టపడే కార్మికులను నిందించడం నాయకత్వం కాదని ఈ దృహంకార వైఖరిని చంద్రబాబు వెంటనే విడనాడాలని సూచించారు. రాజకీయ అహంకారంతో ఆయన ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలకు భవిష్యత్తులో తగిన జవాబును ప్రజలే ఇస్తారని చెప్పారు. ఇదే విధంగా ఇంతకుముందు వైద్యులపైనా అవమానకర వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు ఇప్పుడు కార్మికులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. చేతివృత్తులపై పనిచేసే వారిని, కార్మికులను, ఉద్యోగులను అవమానించడం చంద్రబాబుకు అలవాటైన విద్యగా మారిందన్నారు. విశాఖ ఉక్కు రాష్ట్రానికి గర్వకారణమని చేతనైతే దాన్ని ప్రైవేటీకరించకుండా ఆపాలని సూచించారు. అంతే తప్ప కార్మికులు వారి కుటుంబ సభ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించే హక్కు చంద్రబాబుకు లేదని స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని, కార్మికులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిందించడం అంటే కార్మికుల హృదయాన్ని గాయపరచడమేనని అనగాని రవి అన్నారు. ఈ రాష్ట్రాన్ని నడిపేది కార్మికులు, కర్షకుల శ్రమే కానీ చంద్రబాబు లాంటి అవకాశవాద రాజకీయ నాయకులు కాదని అన్నారు.

# నశా ముక్త్ భారత్"కు బాలానగర్‌లో ఘన ప్రమాణం

### డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ

### బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్

### ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు



కూకట్ పల్లి, నవంబర్ 18(వాయిస్ టుడే): "నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, గారి పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ... నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే 'నశా ముక్త భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ... 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి ఎరుకల సమస్యలను పరిష్కరించాలి

**ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి..**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ప్రతినిధులు..**



సికింద్రాబాద్, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసి ఎరుకలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్ లోని గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ఈమెరకు మంత్రి అల్లూరి లక్ష్మణ్ కు వినతి పత్రం సమర్పించి ఆదివాసి తెగలు ఎరుకలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం 60 కోట్లతో ఎరుకల ఎంపైర్మెంట్ స్కీమును ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం యధావిధిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిజాంపేట్ లో ఏకలవ్య భవనం నిర్మాణం జరుగుతుందని నిధులు లేక అసంపూర్తిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అదనంగా ఐదు కోట్లు బడ్జెట్ కేటాయించి భవనాన్ని పూర్తి చేసి ఎరుకల జాతికి అంకితం చేయాలని కోరారు. అనేక విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్తే వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి మీ సమస్యలు అన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో కార్తీక దీపోత్సవం

హైద్రాబాద్ (వాయిస్ టుడే):వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో కార్తీక దీపోత్సవ వేడుకలు మంగళవారం కన్నుల పండుగ జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో 30మంది మహిళా సభ్యులతో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తితో దేవును భజన చేస్తూ శివనామ స్మరణతో... శ్రీ వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం ఆవరణలో దినమంతా శివలింగాకారం, ఓంకారం రూపంలో దీపాలను పేర్చి అందంగా పువ్వులతో అలంకరించారు. సాయంత్రం వెలిగించిన దీపాల వెలుగుల్లో రాజరాజేశ్వర దేవాలయ ఆవరణం కార్తీక దీపాల వెలుగుల్లో దే దివ్య మానంగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి బృందం రజిత రెడ్డి ,రాణి సులోచన,అనిత సేవ సభ్యులుతో పాటు సుగుణ వృద్ధాప్య ఫౌండేషన్ బృందం సుగుణ,సుజాత ప్రతినిధిలు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

తొర్రూరు, నవంబర్ 18 వాయిస్ టుడే : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో30 మంది 10వ తరగతి విద్యార్థులకు రూ.54 వేల రూపాయలతో 100 రోజులు (3 నెలలు) కు సరిపడ్డ ఆల్పాఆహా వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల మూడు నెలల ముందుగా స్టడీ అవర్ ప్రారంభమవుతున్న కారణంగా ఉదయం 8 గంటలకు విద్యార్థులు స్కూలుకు రావడంతో ఇంటిదగ్గర తల్లి తండ్రులు అల్పాహారం అందించలేక పోతున్న కారణంగా ఉదయం అల్పాహారం అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక నెల రోజుల సరుకులు పాఠశాల యాజమాన్యానికి అందించినట్లు తెలిపారు. పిల్లలు మంచిగా చదువుకొని క్రమశిక్షణతో ముందుకు వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పౌష్టికాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతిరోజు ధ్యానం, యోగ చేయాలని సెల్ ఫోన్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ రామ నర్సయ్య ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, పాఠశాల హెచ్ఎం కె.ప్రభాకర్, ఉపాధ్యాయులు డి.శ్రీధర్ రెడ్డి, ఎల్ల గౌడ్, ప్రేమలత, రాజు, రవి, గ్రామస్తులు నరసింహ రెడ్డి, జనార్ధన్, పినాకపాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

**మాలమహానాడు జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్**

**5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**



తొర్రూరు, నవంబర్ 18 వాయిస్ టుడే : తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేసే వరకు పేదల పోరాటానికి అండగా జాతీయ మాల మహానాడు ఉంటుందని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ అన్నారు. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం 5వ రోజు దీక్షలకు సంఘీభావంగా మాల మహానాడు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం హాజరయ్యి సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ మాల మహానాడు కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టి మల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ లు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలో 7 నెలలుగాల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దశలవారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలను అధికారులు గానీ కాంగ్రెస్ పార్టీ గాని పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత నాలుగు సంవత్సరాలుగా పంచకుండా జాప్యం చేయడమేంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని గ్రామాలలో పిల్ల పంపిణీ అయిపోయిందని పట్టణ ప్రాంతంలో మాత్రం ఆపడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా అన్నారు. తొర్రూరు లో ఉన్న 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించి వెంటనే పంపిణీ చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అయినా మాల మహానాడు సంఘం సపోర్టు పూర్తిస్థాయిలో ఉంటుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా జరిగే ప్రతి కార్యక్రమానికి మా భాగస్వామ్యం ఉంటుందని వారు పేదలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచకుంటే అన్ని పక్షాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనుక దుర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సిపిఎం పార్టీ సభ్యులు దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, మాలమహానాడు నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి ఎనమాల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, గంపల ప్రవీణ్, కుమార్, వెంకటేశ్వర్లు, నూనె ప్రవీణ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, మంజుల, భవాని, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు దస్తరి భాగ్య, గాజుల లక్ష్మి, గౌసియా, యాకమ్మ, భారతమ్మ, ఈశ్వరమ్మ, మోతె చైతన్య, శోభ, సునీత, ఎల్లమ్మ, రేవూరి శ్రీను, శ్రీహరి, మురళి, మంగళపల్లి కృష్ణ, నరసింహా, కొలిపాక సతీష్, గరుగు అయిలమ్మ, బొమ్మకంటి నాగరాణి, రావుల శ్రీహరి, మాలి వెంకన్న, గుజ రవి, నారాయణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



తొర్రూరు, నవంబర్ 18 వాయిస్ టుడే : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎన్.శంకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100,1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, ఎక్సైజ్ శాఖ పోలీసులు శ్రీనివాస్ కుమార్, జి.శ్రీనివాస్, శశివర్ధన్, మదర్ ఖాన్,అధ్యాపకులు సువర్ణ,అన్నపూర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, శివరామకృష్ణ,అనిత,రాజేష్,నాగరాజు,కమల్ దీప్, రామబ్రహ్మాచారి, అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సికింద్రాబాద్ ఎంఆర్ఓ కార్యాలయంలో ఏసీబీ దాడులు

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్ కాల్వ కిరణ్



సికింద్రాబాద్ నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ఎమ్మార్వో కార్యలయం లో ఎసిబి అధికారుల తనిఖీలు, సర్వెయర్ కల్వ కిరణ్ లక్ష రుపాయలు లంఛం తీసుకుంటు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఓ భూమి సర్వె విషయంలో డబ్బులు డిమాండ్ చెయడంతో భాదితుడు ఎసిబి ని ఆశ్రయించగా నిఘా పెట్టిన అధికారులు లక్ష రుపాయలు తీసుకుంటుండగా పట్టుకున్నారు. సెర్వయర్ కిరణ్ తో పాటు సహచర సిబ్బంది నీ పట్టుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కిరణ్ అక్రమ సంపాదన కు అలవాటు పడ్డట్టు తెలుసుకున్న ఏసీబీ అధికారులు లోతుగా విచారణ చేపట్టారు.



## కురుమ యువ చైతన్య సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడుగా కుండే వెంకటేష్ కురుమ...**

ఉప్పల్/సికింద్రాబాద్, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ పోచమ్మ దేవాలయం లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశం లో అన్ని జిల్లా ల నాయకులు కలిసి నూతన రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నారు. కుండె వెంకటేష్ కురుమని రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గొరిగె నర్సింహా కురుమ,గౌరవ సలహా దారులుగా కౌడే పోచయ్య కురుమ, గౌరవ న్యాయ సలహా దారులుగా నోముల ప్రసన్న కుమార్ కురుమ ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీ ని నియమించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక జరుగుతుందనీ,ఈ సారి పెద్దల ఆధ్వర్యం లో రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ, కొత్తూరి చంద్రమౌళి కురుమ,మీస సత్యనారాయణ కురుమ, ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమ, ప్రధాన కార్యదర్శి గా గౌడ రాజ్ కుమార్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి వెంకటేష్ కురుమ,కోశాధికారిగా రావుల ఐలయ్య కురుమ ,రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నిక అనంతరం కేవైసిఎస్ భవిష్యత్తు లో కులం కోసం పని చేస్తుంది అని తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పకుండ కేవైసిఎస్ నిలబడుతుంది అని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.



## సెట్ పరీక్ష తేదీలు వాయిదా వేయాలనీ కన్వీనర్‌కు వినతిపత్రం

**ఏబీవీపీ ఓయూ శాఖ**

సికింద్రాబాద్, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): పరీక్ష ఫీజు తేదీలు ముగియక ముందే సెట్ ఎగ్జామ్ పరీక్షలు డిసెంబర్ 11, 12, 13 తేదీల్లో సెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని, అప్లికేషన్ చివరి తేదీ తర్వాత కనీసం 45 రోజులు సమయం విద్యార్థులకు ఇవ్వాలనీ, ప్రిపరేషన్‌కు తగిన సమయం లేనందున టీజీ సెట్ పరీక్షల్లో తేదీలు మార్చాలని ఏబీవీపీ ఓయూ శాఖ కోరింది. ఈ మేరకు మంగళవారం టీజీ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి ఓయూ కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ అక్టోబర్ 13 నుండి నవంబర్ 6 వరకు రెగ్యులర్ ఫీజుతో, నవంబర్ 21 వరకు లేట్‌ఫీజుతో కొనసాగుతుందనీ, కాబట్టి విద్యార్థులు ప్రిపరేషన్ కి సమయం తక్కువగా ఉన్నందువల్ల ఇబ్బందికి లోనవుతారని, విద్యార్థులు పరీక్షను సక్రమంగా రాయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అందువల్ల, 45 రోజులు పైగా గ్యాప్ ఉండేలా పరీక్ష తేదీలను మార్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలి రాజు, శ్రీధర్, మోక్షిత్, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28 న గీతన్నల రణభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

సికింద్రాబాద్, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలో భాగంగా నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి సభ నిర్వహిస్తున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన మహాసభల సమావేశంలో రణభేరి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లు గీతపై ఆధారపడి జీవిస్తున్న వృత్తి గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో నవంబర్ 28, 29, 30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని దీనికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, అంబాల శ్రీనివాస్ ప్రభాకర్ గౌడ్ రమేష్ గౌడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 19 నవంబరు 2025




## లక్ష్మీపురం మార్కెట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### మార్కెట్ బైలాకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం

ఖిలా వరంగల్ ( వాయిస్ టుడే) నవంబర్ 18 : వరంగల్ నగరంలోని లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో జరుగుతున్న దోపిడీని అరికట్టి రైతుల పంటలకు సరైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి మార్కెట్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయల పంటలను మార్కెట్‌కు తీసుకొస్తే, వ్యాపారులు మార్కెట్ బైలాకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వ్యాపారులే సొంత ఖర్చులకు ఏదో ఒక సందర్భంలో 'టెండర్' అనే విధానాన్ని వారికే వారే ప్రకటించుకుని, ఆ రోజు రైతులు తెచ్చిన పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, దీని వలన మార్కెట్‌కు వచ్చే ఆదాయంతో పాటు, రైతులకు వచ్చే ఆదాయాన్ని కూడా కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 లోనే తమ సంఘం ఉన్నత అధికారులకు తెలియజేయగా, ఈ టెండర్ విధానాన్ని రద్దు చేయడం జరిగిందనీ. అయినప్పటికీ, ఈ మధ్యకాలంలో మళ్లీ వ్యాపారస్తులు కూరగాయల మార్కెట్‌లో 'టెండర్' అనే విధంగా వారికి వారే ప్రకటించుకుని, రైతులకు తక్కువ ధర చెల్లిస్తూ వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని అదానపు కలెక్టర్ కు వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మార్కెట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు స్వేచ్ఛగా తమ పంటను అమ్ముకునే విధంగా, మార్కెట్‌కు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెండర్ విధానాన్ని పాటించిన వ్యాపారుల లైసెన్సులను రద్దు రద్దుచేసి టెండర్‌లో వచ్చిన లక్షల రూపాయలను మార్కెట్ కార్యాలయానికి జమ చేయాలన్నారు. ?మార్కెట్‌లో రైతుల పంటను స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు రైతులకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి హంసల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బల్లు ఎల్లయ్య, రవీందర్ రాజు పాల్గొన్నారు.

## ఇద్దరి జీవితాల్లో వెలుగునిచ్చిన వ్యాపారవేత్త



పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్.18 (వాయిస్ టుడే) గోదావరిఖనిలో ఆటోమొబైల్ రంగంలో మూడు దశాబ్దాలకుపైగా నమ్మకం, సేవ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన వ్యాపారవేత్త వాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి (60) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణం పట్టణ వ్యాపార, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహిస్తున్న వెల్కమ్ ఆటోమోటివ్స్, అలాగే లక్ష్మీ ఆటోమోటివ్ పేరుతో టీవీఎస్ సబ్ డీలర్‌గా వాహనాలు, స్పేర్ పార్ట్స్ విక్రయం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన.. వ్యాపారవేత్త మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల అండగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. "కస్టమర్ కాదు%ొ% స్వంత మనిషి" అనే భావంతో ప్రతి ఒక్కరిని ఆదరించే స్వభావం ఆయన ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు. అకాలమరణంలోనూ మానవత్వం చిరస్థాయిగా నిలిచింది. సదాశయ ఫౌండేషన్ వాసు సహకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదం లభించడంతో, "సత్యనారాయణ రెడ్డి ఈ లోకాన్ని విడిచిపోయినా.. ఆయన చూపు మాత్రం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతోంది" అని పలువురు అన్నారు. దుఃఖంలోనూ ఉన్నత సేవకు అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి, చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, వాసు, అనంతరాములు, కవిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారవర్గాలు కుటుంబానికి సానుభూతి తెలిపారు.




## హుస్నాబాద్‌లో నషా ముక్త భారత్ కార్యక్రమం

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 19 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నషా ముక్త భారత్ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో కలిసి పురపాలక సంఘ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు సే నో టు డ్రగ్స్ సే యెస్ టు లైఫ్ అనే స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లడుతూ యువత శక్తి సమాజం మరియు దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. అందువల్ల, పెద్ద సంఖ్యలో యువత మాదక ద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో పాల్గొనడం చాలా అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ లక్ష్మా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, పున్న సది, ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,వివిధ పాఠశాలల విద్యార్థులు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.








# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, నవంబర్ 18 (వాయిస్ టుడే): వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైథెర్మీ మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజీ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత పాల్గొన్నారు.

# పత్తి రైతులపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ డిమాండ్



మక్తల్ నవంబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుల పై విధించిన ఆంక్షలు వెంటనే వ్యక్తివేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతుడు డిమాండ్ చేశారు కారము మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తి రైతుల దగ్గర ఎకరానికి 7 క్వింటాల్ మాత్రమే కొనుగోలు చేయడము సరైనది కాదని 12 క్వింటాల వరకు ఎకరానికి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో అస్తవ్యస్తంగా కొనుగోలు చేయడం జరుగుతుందని దీని వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు జిన్నింగ్ మిల్లు యజమానులు చెప్ప చేయకుండా సమ్మె చేయడం వలన రైతులు గత రెండు మూడు రోజుల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మిల్లు యజమానులతో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోలు డిమాండ్ చేశారు దాదాపు రెండు రోజుల నుంచి రైతులు మిల్లుల వద్ద ట్రాక్టర్ల ద్వారా పత్తిని తీసుకొచ్చి కొనుగోలు చేయకపోవడం రైతులు రాత్రి భవన్లో రోడ్లపైనే ఆపల కాసే పరిస్థితి దాపరించిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ రైతులకు పత్తికి ధర పెంచలేదని దేశం 10 వేలు మద్దతు ధరలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎక్కడ కూడా సక్రమంగా కొనుగోలు చేయడం లేదని దళారి వ్యవస్థ చేసుకోవడం వలన రైతుకు కేవలం ఆరు నుంచి ఏడు వేల రూపాయల వరకే క్వింటాల్ కు పలకడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 10 సంవత్సరాల్లో రైతులు రోడ్లపైకి వచ్చిన దాఖలాలు లేవని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రెండు సంవత్సరాల నుంచి రైతులు రోడ్లపై కొచ్చే దయానీయ స్థితి నెలకొందని వారు విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో మునిసిపల్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ శివారెడ్డి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ మనన్ జుట్ల సాగర్ అనీల్ ఎలిగండ్ల బాలప్ప పాల్గొన్నారు.

# ప్రజల గోడు పట్టని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం

### ఎర్రజెండాలు ఏకం కావాలి

### సిపిఐ 100 ఎడ్ల బస్సు యాత్రలో సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి

### పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నా మోడీ ప్రభుత్వం

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు ధ్వజం




వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సిపిఐ 100 ఏండ్ల సందర్భంగా బస్సు యాత్ర హుస్నాబాద్ పట్టణం చేరుకొని ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభకు అందరూ తరలి రావాలని అంతేకాకుండా ఈ దేశ వ్యవస్థ యొక్క పరిస్థితి గురించి వివరిస్తూ దేశ సంపద నంత బడా వ్యాపారులకు కట్టబెట్టి భారతదేశ ప్రజలపై పన్నుల భారం మోపి అదాని,అంబానీ కార్పొరేట్ కంపెనీల పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నారని బిజెపి ప్రభుత్వ పనితీరుపై చాడ వెంకటరెడ్డి ధ్వజమెత్తారు.

సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 15న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో ప్రారంభమైన సిపిఐ 100 ఎడ్ల సందర్భంగా 3 బస్ జాతల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలైన కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల,పెద్దపెల్లి, జగిత్యాల,రాజన్నా సిరిసిల్ల, కరీంనగర్, తిరుగుతు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బస్ యాత్ర వచ్చిన సందర్భంగా మల్లే చెట్టు చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తాలో పలికారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశం విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందుకే ఆనాడు సిపిఐ పార్టీని నిషేధం విధించారని అయినప్పటికీ కాన్పూర్, మీరట్, పెషావర్ అనేక కుట్ర కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించిన అధికారం పదవులు ఉన్న లేకున్నా ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్నాపార్టీ సిపిఐ ఒక్కటేనని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తు ఆపరేషన్ ఖగార్ పేరుతో అడవులను జిల్లేడ పడుతు మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికి ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టు నేతలను బుటకపు ఎన్కౌంటర్ చేసి చంపడం బిజెపి ప్రభుత్వానికి తగదని చాడ వెంకటరెడ్డి అన్నారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2014లో బిజెపి ప్రభుత్వ ప్రతి కుటుంబానికి 15 లక్షాలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చెస్తామని ధరలు తగ్గించి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువులపై అధిక ధరలను పెంచి ప్రభుత్వం రంగం సంస్థలైన ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణా రంగం పరిశ్రమలను సైతం ప్రయివేటు కట్టబెట్టిన బిజెపి ప్రభుత్వ పనితీరుపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల మూలంగా సంపన్నులు మరింత సుసంపన్నులై పేదలు మరింత పేదలుగా మారుతున్నారని పేదల రాజ్యం కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 ఎడ్ల సందర్భంగా ఎర్రజెండా పార్టీలు ఏకమై దేశంలో ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, హుస్నాబాద్ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, కార్యదర్శి పిల్లి రజినీ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్,ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్, సిపిఐ హుస్నాబాద్ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొహెడ,అక్కన్నపేట మండలాల కార్యదర్శులు వెల్పుల శ్రీనివాస్, కొమ్ముల భాస్కర్, సిపిఐ హుస్నాబాద్ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పిట్టల మెగిలయ్య, పుదరి రఘుపతి, మౌటం బాలయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, ఎఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ దొంతరవేని రజిత,సిపిఐ అనుబంధ సంఘం తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# కొండకల్‌లో వృద్ధుల హక్కులపై ఐసీఎఫ్‌ఏఐ లా విద్యార్థుల వీధి నాటకం

## - చట్టపరమైన అవగాహన



చేవెళ్ల... నవంబర్ 18(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో వృద్ధుల హక్కులు మరియు సంక్షేమంపై అవగాహన కల్పించేందుకు ఐసీఎఫ్ఏఐ న్యాయ కళాశాల న్యాయ సహాయ సంఘం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వృద్ధ గ్రామస్తులు, అధికారులు పాల్గొని లా విద్యార్థులు ప్రదర్శించిన వీధి నాటకాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ఒక రోజు ముందుగానే గ్రామస్తులకు చట్టపరమైన అవగాహన కార్యక్రమం గురించి సమాచారం అందించగా, పెద్ద సంఖ్యలో వృద్ధులు పాల్గొని తమ హక్కులపై వివరాలు తెలుసుకున్నారు. అధ్యాపకులు నిర్వహించిన ప్రసంగంలో వృద్ధుల హక్కులను సంరక్షించడానికి అవసరమైన చట్టపరమైన జ్ఞానం, అందుబాటులో ఉన్న రక్షణలు, ముఖ్యంగా తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం – 2007 లోని ప్రధాన అంశాలను స్పష్టంగా వివరించారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు, బంధువులు తమ వృద్ధ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించాల్సిన బాధ్యత, వారి భద్రత, వైద్య సదుపాయాలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ప్రయాణ రాయితీలు (కొన్ని తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి) వంటి అంశాలపై పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. అదేవిధంగా వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన జాతీయ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 14567 %-% ఎల్డర్‌లైన్ సేవల గురించి కూడా వివరించారు. ఈ సేవ పెన్షన్ సమస్యలు, చట్టపరమైన సాయం, దుర్వినియోగ ఘటనల్లో జోక్యం, భావోద్వేగ మద్దతు, నిరాశ్రయ వృద్ధుల సంరక్షణ వంటి అంశాలను చూడడంలో సహాయపడుతుంది. లా విద్యార్థులు ప్రదర్శించిన వీధి నాటకం గ్రామస్తులను కదిలించింది. ఆస్తిని కొడుకుకు బదిలీ చేసిన వృద్ధ దంపతులు చివరకు అతడి నిర్లక్ష్యం, వదిలివేతను ఎదుర్కొనే కథను నాటకమార్గంగా చూపించారు. ఆస్తి బదిలీ అయినా, పిల్లలు పోషణ చేయనపక్షంలో తల్లిదండ్రులకు ఆస్తిని తిరిగి పొందే హక్కు ఉందన్న చట్టపరమైన సత్యాన్ని కోర్టు తీర్పు ద్వారా నాటకం హృదయానికి హత్తుకునేలా వినిపించింది. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయంలో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని కూడా తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో వృద్ధ గ్రామస్తులు తమ హక్కులపై అవగాహన కల్పించినందుకు ఐసీఎఫ్ఏఐ న్యాయ కళాశాల విద్యార్థులు, లీగల్ ఎయిడ్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బిసి గురుకులాన్ని పరిశీలించిన సైనిక్ స్కూల్ ప్రతినిధుల బృందం

నాగార్జునసాగర్, నవంబర్ (వాయిస్ టుడే) 18: నాగార్జునసాగర్ బీసీ గురుకులాన్ని సైనిక్ స్కూల్ ప్రతినిధులబృందం పరిశీలించినట్లు బీసీ గురుకుల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. ఎం.జె.పి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సొంతభవనాలు కలిగి ఉన్న 21 పాఠశాలలను సైనిక పాఠశాలలుగా మార్చాలన్న ఆలోచనతో గురుకుల విద్యాలయ సంస్థ సెక్రెటరీ సైదులు ఐ.ఎఫ్.ఎస్ ఆదేశాల మేరకు ఈ ఏడాది జులైలో సైనిక స్కూల్ అథారిటీకి దరఖాస్తు చేయడమైనది. ఈ బృందంలో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కు చెందిన సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, పృథ్వీరాజ్, కేంద్రీయ విద్యాలయం నల్లగొండ ప్రిన్సిపల్ శ్రీనివాసులు సమర్పించిన పత్రాలను తనిఖీ నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న సమయంలో జతపరిచిన అన్ని అంశాలకు సంబంధించినపత్రాల పట్లసంతృప్తిని వ్యక్తం చేశారు. పరిశీలననివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేశారు. వీరితోపాటుగా గురుకుల ఆర్.సి.ఓ స్వప్న, తదితరులు ఉన్నారు.



## ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభల కరపత్రాల ఆవిష్కరణ

### ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహా సభలను విజయవంతం చెయ్యండి

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 18: రాజన్న సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభలు వేములవాడ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 03, 04 తేదీలలో జరుగు జిల్లా మహాసభల కరపత్రలను మంగళవారం రోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్టియు అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య 1936 ఆగస్టు 12 తేదీన ఉత్తరప్రదేశ్లోని లక్నో లో ఆవిర్భవించి బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చేరానుండి మాతృభూమి విముక్తికై విరుచుట స్వాతంత్ర దినోత్సవం స్వాతంత్ర మా జన్మ హక్కు అని ప్రాణాలు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విప్లవ విద్యార్థి సంఘం దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు జిల్లా కేంద్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ప్రభుత్వ విద్య పరిరక్షణలో పనిచేస్తున్నటువంటి ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కావున విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు అందరూ సహకరించాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలపై ఒత్తిడిని తీసుకురావడానికి ఈ జిల్లా మహాసభ నూతన కార్యచరణ రూపొందించుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టౌన్ అధ్యక్షులు బాధ గోపి మరియు గౌరవేణి రాజయ్య,దేవిడ్సన్ ,అజయ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆధిత్య నాయకులు పందుల అనిల్, శివసాయి, మనోజ్, నవీన్ పాల్గొన్నారు.




## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ ఐ ముత్తయ్య

వాయిస్ టుడే,నాగార్జునసాగర్ నవంబర్ 18 : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని నాగార్జునసాగర్ ఎస్ ఐ ముత్తయ్య అన్నారు. మంగళవారం హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఐముత్తయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, సైబర్ క్రైమ్ గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.



## అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహంపై అవగాహన సందస్సు

మహబూబ్నగర్ జిల్లా, నవంబర్ 18 : జడ్చర్ల రాజాపూర్ మండలం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల లో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిరెడ్డి పల్లి అంగన్వాడీ నందు బాల్య వివాహాల నిరోధకతను గురించి, బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి, బాల్యవివాహాల నిరోధకతను ఉన్నటువంటి చట్టాల గురించి మరియు బాల్య వివాహం చేసుకుంటే విధించబడే శిక్షల గురించి వివరించడం జరిగింది. మరియు రాజాపూర్ స్కూల్లో బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను గురించి, ఫోక్సో గురించి ,బాల కార్మికులు నిరోధక చట్టం గురించి ఐసీపీస్, సఖి సేవలు పై అవగాహన కల్పించడం జరిగింది.మరియు హెల్ప్‌లైన్ నంబర్స్ 1098, 181, 100,14567 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్, వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్, మరియు డిహెచ్ఈడబ్ల్యూ స్టాఫ్ , ఆశా వర్కర్ పాల్గొనడం జరిగింది.



## కవులు సమాజ సంపదతో సమానం

### కవిగా రానించాలంటే అన్ని రంగాల్లో పట్టుండాలి
### గ్రంథాలయా భివృద్ధికి కృషి
### ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 18: కవులు, కళాకారులు ఈ సమాజ సంపదతో సమానమని, అలాంటి వారు ప్రపంచంలోని అన్ని రంగాలపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, ఉప్పుడే కవులుగా రానించగలరని ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాల్లో భాగంగా మంగళవారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఎంఎల్ మాట్లాడుతూ ఓ కవి కలం నుండి జాలువారే ప్రతీ సిరా చుక్క వేయి మెదళ్లను కదలించగలిగే శక్తిగా ఉండాలని, బడబాగ్నిని రగిలించే అక్షరానికి అంతటి మహత్తర శక్తి ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా కవులుగా ఉండటం ఎంతో అదృష్టమని, మీరు రాసే కవితలు, రచనలు రాబోయే రోజుల్లో చక్కటి ప్రాచుర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. తనకు పుస్తక పఠనం అంటే ఎంతో ఇష్టమని, అనేక మంది కవులు, రచయితలు రాసిన పుస్తకాలను చదివినట్లు చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనం పై మక్కువ పెంచుకోవాలని, పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు పుస్తకాలతో దోస్తే చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. ఇంత ఘనంగా గ్రంథాలయవారోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని, గ్రంథాలయానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎలి కవులను సన్మానించారు. ముందుగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి సాబీర్ పాష గ్రంథాలయ కార్యదర్శి కరుణకుమారి, ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగి అసోసియేట్ అధ్యక్షురాలు కె అంబిక, గ్రంధపాలకురాలు గుమ్మడి మణిమృదుల, మధుబాబు, వాణి, సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో "సర్దార్ 150 యూనిటీ మార్చ్"లో ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్న పాకిస్తాన్ వంటి ఉగ్ర దేశాల ఆట కట్టించి, దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు, అభివృద్ధి చేసుకునేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని అక్కడికి చేరిన యువతకు పిలుపు నిచ్చాను. దేశం ఐక్యంగా లేకపోతే పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విబేధాలను వాడుకుని విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తాయి. సంపదలో, శాంతిభద్రతల్లో, శాస్త్ర విజ్ఞానాల్లో, సంస్కృతి సాంప్రదాయాలు సహా అన్ని విషయాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే భారత్ అగ్రభాగాన ఉండడాన్ని ఆ దేశాలు జీర్ణించుకోలేక మన మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని వివరించాను. దేశం కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను, కనబర్చిన ధైర్య, సాహసాలను స్మరించుకుంటూ యువత రాజకీయ సమీకరణలను మార్చాలని కోరాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి , జిల్లా ఇంఛార్జీ కలెక్టర్ గరీమా అగర్వాల్ , ఎస్పీ మహేశ్ , అదనపు కలెక్టర్ నగేశ్ , నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి , వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస రావు , మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ ,అల్లాడి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి లు పొన్నాల తిరుపతి రెడ్డి , సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం , శీలం రాజు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు రొమ్ము గర్భాశయం క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 18: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా మహిళా ఉద్యోగులకు, కాంట్రాక్టు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యుల రొమ్ము గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,ఆదేశాలమేరకు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా సింగరేణి లో పనిచేసే రెగ్యులర్ మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, మెడికల్ కార్డ్ హోల్డర్స్ వారి 35 సంవత్సరాల పై ఉన్న మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా క్యాన్సర్ హాస్పిటల్, వరంగల్ వారిచే సింగరేణి అన్ని ఏరియాలలో నిర్వహించబడే రొమ్ము గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ లలో భాగముగా మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు కార్పొరేట్ కొత్తగూడెం ఏరియాలలోని మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన సిపిఆర్ఎంఎస్ కార్డుదారులకు రొమ్ము గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఏసిఎంఓ(అడ్మిన్) జి.సునీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ విశిష్ట అతిధులుగా ఏసిఎంఓ ఎం.ఉష ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని హాజరై హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సంధర్భముగా సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని అందులో భాగముగా ప్రస్తుతం క్యాన్సర్ అనేది ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న కారణముగా సింగరేణి వ్యాప్తముగా ఈ రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల 35 సంవత్సరాల పై బడిన మహిళా కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగ పరచుకోవాలని, క్యాన్సర్ లాంటి వ్యాధులను మొదటి దశ లోనే గుర్తించటం వలన తొందరగా ఈ వ్యాధులను జయించవచ్చని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ క్యాన్సర్ బారిన పడకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు ఆహార అలవాట్లపై కూడా అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని రొమ్ము గర్భాశయ క్యాన్సర్ రావటానికి గల కారణాలు మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన ఆహార నియమాలపై మహిళలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 103 మంది మహిళలకి నిష్ణాతులైన .ప్రతిమ ఆసుపత్రి, వరంగల్ వారి సిబ్బంధి చే వారి సంచార క్యాన్సర్ స్క్రినింగ్ వాహనం లో డిజిటల్ మెమోగ్రఫీ అల్ట్రాసౌండ్ లాంటి కి ఆరోగ్య పరీక్షలు వారికి నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏసిఎంఓ(అడ్మిన్) జి.సునీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ విశిష్ట అతిధులుగా ఏసిఎంఓ ఎం.ఉష ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లు అవినాష్ తిప్పని, సుమిత తిప్పని, గౌరవ్, మేఘనా రెడ్డి, డివై.పిఎం పి.బి.అవినాష్, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్‌లు వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. రుద్రంగి మండల కేంద్రంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు 05 లక్షల 28 వేల విలువ గలముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలి

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్, నవంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కార్తీక మాస వనబోజన కార్యక్రమం స్తానిక కల్వకొలను రామనాథం తోటలో జరిగింది. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి పెద్దలకు చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి లక్ష్మి నరసింహారావు ట్రెజరర్ తొడుపునూరు శేఖర్ మాజీఅధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు ముఖ్యులు కుక్కడపు రామ్మోహన్ రావు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు , జిల్లా అదనపు కార్యదర్శి అశోక్ కుమార్, బచ్చు రామారావు , అయ్యప్ప, పాపారావు, కొండలు, చిల్లంచర్ల ఆనంద్ , ఆ వో పా అధ్యక్షులు వంగవీటి సతీష్, పెనుగొండ శ్రీనివాస్, గుండా రమేష్ , నందయ్య , గెల్లి రవి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తా శ్రీనివాస్, భాస్కర్, శేఖర్, దయాకర్, చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## లారీని ఢీకొన్న టిప్పర్

ములుగు : లారీని వెనుక నుంచి టిప్పర్ ఢీకొన్న ఘటనలో డ్రైవర్‌కి తీవ్ర గాయాలయ్యాయి. ములుగు సమీపంలోని మెడికల్ కాలేజీ చేరువలో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడి క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ ఉప్పలయ్యను స్థానికులు బయటకు తీసి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## సాధారణ ప్రసవాలు పెంచాలి: ఎంపీ కావ్య




భూపాలపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు, దిశా కమిటీ ఛైర్మన్ డా. కడియం కావ్య పేర్కొన్నారు. మంగళవారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ఆమె హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ.. జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలన్నారు. ప్రసవాల్లో.. 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని ఈ మేరకు వైద్యులకు సూచించారు. పాఠశాలల నిర్వహణ, సేవలపై ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సరైన వివరణ ఇవ్వకపోవడంతో వచ్చే సమావేశానికి సమగ్ర సమాచారంతో రావాలన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.



## పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వారిని ఆదుకోవాలి

గీసుకొండ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఈ ఏడాది రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. గీసుకొండ మండలం మొగిలిచర్లలోని పత్తి పంటను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతిని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇష్టానుసారంగా నిబంధనలు విధించడంతో రైతులు నష్టపోతున్నారు. తడిసి దెబ్బతిన్న పత్తిని ప్రభుత్వం మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేయాలి" అని డిమాండ్ చేశారు.

# భక్తులకు అన్ని వసతులు కల్పించాలి



## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని భీమేశ్వర స్వామి ఆలయం లో ఏర్పాట్ల పై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో సమీక్ష. వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు? ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు.

క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు రహిత భవిష్యత్తుకై యువత ముందుకు!

### మత్తు రహిత భారత దేశమే మన లక్ష్యం!

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, -ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు దేశాన్ని మాదక ద్రవ్యాల బెడద నుండి దూరంగా ఉంచి డ్రగ్స్ ముక్త భారత్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎస్ హెచ్ జి ఆర్‌పీలు ప్రభుత్వ స్కూల్ విద్యార్థులతో నెహ్రూ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పాల్గొన్న వారందరు మాదక ద్రవ్యాల, నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, ఇరవై ఐదు సంవత్సరాల లోపు ఉన్న యువత డ్రగ్స్ బారిన పడకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వినియోగం అక్రమ రవాణా వంటి అంశాలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. అదేవిధంగా, డ్రగ్స్ బారినపడిన వారిని పునరావాసం కోసం ప్రభుత్వము అందిస్తున్న టోల్ ఫ్రీ నంబర్ ఒకటీ నాలుగు నాలుగు నాలుగు ఆరు ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే నషా ముక్త భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, ఎంఈఓ రాజయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ రత్నాకర్ రెడ్డి,మెప్మా సీఈవో స్వరూప, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది ఎస్ హెచ్ జి ఆర్‌పీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 18: భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు,పోక్సో చట్టం,సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు,పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రాముఖ్యతను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై అరుణ వివరించారు.అదేవిధంగా భరోసా బృందానికి చెందిన కో-ఆర్డినేటర్ రేణుక,లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష సభ్యులు అంబికా,రమాదేవి,మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష లు తమ తమ బాధ్యతలు వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా.ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ,మహిళ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు సిబ్బంది,సఖి సిబ్బంది,మహిళా సాధికరికత కేంద్రం సిబ్బంది,ఆశా వర్కర్లు,మహిళా స్వ యం సహాయక సంఘాల సభ్యులు,మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అండర్ 14 క్రికెటర్‌కు సన్మానం

### ఉన్నత స్థాయిలో రాణించాలని ప్రశంసలుబీ కాంగ్రెస్ ప్రవీణ్ టోనీ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 18 : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామం కు చెందిన విద్యార్థి, సెప్టెంబర్ టెన్త్ రాజీవ్ నగర్ లో జరిగినటు వంటి అండర్ 14 జిల్లా జట్టు కోసం మొదటగా 300 పైగా క్రీడాకారులు పాల్గొన్న క్రీడాకారులలో, అందులో నుండి 30 ప్రభుబుల్స్ సెలెక్ట్ చేయడం జరిగింది. మంచి ప్రతిభ చూపిన 18 మంది క్రీడాకారులు సెలక్ట్ చేయడం జరిగింది,తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ఆశ్రిత్ సాయి అనే అబ్బాయి ( మాస్టర్ మైండ్ స్కూల్ సిరిసిల్ల) విద్యార్థి జిల్లా జట్టు కీ సెలెక్ట్ అయ్యాడు. కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీ జరుగుతుంది.నేడు ఇట్టి విద్యార్థి నీ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం లో అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ తనకు నూతన క్రికెట్ బ్యాట్ అందివ్వడం జరిగింది. కార్యక్రమం లో ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్, డైరెక్టర్స్ పొన్నాల పరుశురాం,ఆరేపల్లి బాలు,పార్టీ నాయకులు మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, గట్టు లింగా రెడ్డి,మహేష్ క్రికెట్ కోచ్ చుంచుల కిషన్ . తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ముగింపు: రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఘన అన్నదానం



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్ 18 వాయిస్ టుడే: కార్తీక మాసం ముగింపు సందర్భంగా శివరాత్రిని పురస్కరించు కొని మంగళ వారం సుల్తానాబాద్ పట్టణంలోని గుడి మిట్టపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివుడికి అన్నపూజ వేడుకలను ఆలయ అర్చకులు పోలాస అశోక్ ఎంతో వైభవంగా కన్నుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్న పూజ అనంతరం భక్తులు ఆ శివుని దర్శించుకుని, ప్రసాదాలు స్వీకరించారు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భజనలు చేశారు. స్వామివారికి అన్న పూజా అనంతరం నిర్వహించిన అన్నదానం అన్న ప్రసాద వితరణ సుల్తానాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అలాగే కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో శివాలయాల్లో పూజారులు శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్త బృందం భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు..